**163వ అధ్యాయం**

# ١٦٣ ـ بَابُ ثَنَاءِ النَّاسِ عَلَى الْمَيِّتِ

# మృతుని మంచితనాన్ని కొనియాడవచ్చు

٩٥٠ ـ عن أنسٍ رضي الله عنه قال: مَرُّوا بجَنَازَةٍ، فأَثْنَوْا عَلَيْهَا خيراً، فقال النبيُّ ﷺ: «وَجَبَتْ»، ثم مَرُّوا بأُخرى، فأَثْنَوْا عليها شرّاً، فقَالَ النَّبيُّ ﷺ: «وَجَبَتْ» فقَالَ عُمَرُ بنُ الخَطَّابِ رَضِيَ الله عَنْهُ: مَا وَجَبَتْ؟ قَالَ: «هذا أثنيتُمْ عَلَيْهِ خيراً، فَوَجَبَتْ لَهُ الجَنَّةُ، وهذا أثنيتُم عليه شرًّا، فَوَجَبَتْ لَهُ النَّارُ، أَنتم شُهَداءُ اللهِ في الأرضِ» متفقٌ عليه.

950. హజ్రత్ అనస్ (రజి) కథనం : కొంతమంది ఒక జనాజా సమీపం నుండి వెళ్తూ చనిపోయిన వ్యక్తి మంచి తనాన్ని కొనియాడసాగారు. అది విని దైవప్రవక్త (సల్లం) "వాజిబ్ (అనివార్యం) అయ్యింద"ని అన్నారు. ఆ తర్వాత మరొక శవం దగ్గర్నుంచి వెళ్తూ చని పోయిన వ్యక్తి గురించి చెడుగా చెప్పుకో సాగారు. వారి మాటలు విని దైవప్రవక్త (సల్లం) మళ్ళీ, "వాజిబ్ (అనివార్యం) అయ్యింద"ని అన్నారు. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) విషయం ఏమిటో తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతో "ఏం వాజిబ్ అయ్యింది?" అని అడిగారు. దానికాయన, "మీరు కొనియాడిన ఆ మంచి వ్యక్తికి స్వర్గ ప్రవేశం వాజిబ్ (అనివార్యం) అయ్యింది. మీరు చెడుగా చెప్పుకున్న ఆ రెండవ వ్యక్తికి నరకం వాజిబ్ (అనివార్యం) అయ్యింది. ఎందుకంటే మీరు భువిలో దేవుని సాక్షులుగా వ్యవహరిస్తున్నారు" అని అన్నారు.

*(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

పరిపూర్ణ విశ్వాసుల మాట నీతినిజాయితీ, భక్తీ పరాయణతల మీద ఆధారపడి ఉంటుంది. వారి మాటల్లో స్వార్థం గాని అసూయ, ద్వేషం లాంటి ప్రతీకార భావాలు గాని ఉండవు. అలాంటివారు ఎవరి అంతర్యాన్నయినా కొనియాడితే వారు స్వర్గస్తులవవచ్చు. మరెవరి అంతర్యాన్నయినా తూలనాడితే వారు నరకవాసులవవచ్చు. అయితే విశ్వాసులు కాని పాపాత్ములు, దుర్మార్గులు ఇతరుల గురించి చెప్పే అభిప్రాయాలకు మాత్రం ఎలాంటి విలువలేదు.

మరో విషయం ఏమిటంటే కొన్ని హదీసుల్లో మరణించిన వారి గురించి చెడుగా చెప్పకోరాదని తెలుస్తోంది. మరి ఈ హదీసులోనేమో మరణించినవారి గురించి చెడుగా చెప్పవచ్చని తెలుస్తోంది. ఈ రెండు రకాల హదీసుల మధ్య సారూప్యం ఏమిటంటే భక్తిపరాయణతలతో కూడిన విశ్వాసుల జీవితాన్ని విస్మరించి కేవలం వారి లోపాలనే ఎత్తి చూపించటం, వారి వల్ల జరిగిన గోరంతల తప్పుల్ని కొండంతలు చేసి చూపించటం సమంజసం కాదు. ఇలా చేయటాన్ని షరీఅత్ తీవ్రంగా గర్హిస్తుంది. పోతే పరుల జాగ్రత్తకోసం, దైవాన్ని ధిక్కరిస్తూ, బహిరంగంగా పాపాలకు పాల్పడి చనిపోయినవారి గురించి ఇతరులకు తెలియ పరచటం, వారి దుష్ట వ్యక్తిత్వం గురించి ప్రజల్లో ప్రచారం చేయటంలో మాత్రం తప్పులేదు.

951. హజ్రత్ అబుల్ అస్వద్ (రహ్మలై) కథనం : ఒకసారి నేను మదీనాకు వచ్చి ఉమర్ (రజి) దగ్గర కూర్చున్నారు. ఆ సమయంలో మాకు దగ్గర్లో కొంతమంది జనం ఒక జనాజా (శవపేటిక)ను మోసుకెళ్తుంటే అక్కడున్న వారు ఆ చనిపోయిన వ్యక్తి మంచితనాన్ని మెచ్చుకుంటూ మాట్లాడుకోసాగారు. వారి మాటలు విని ఉమర్ (రజి) "వాజిబ్ (తప్పనిసరి) అయ్యింది" అని అన్నారు. కాసేపటికి మా సమీపం నుంచి మరో జనాజా వెళ్ళింది. అప్పుడు కూడా ప్రజలు మృతుని గురించి మంచి మాటలే చెప్పుకున్నారు. ఉమర్ (రజి) వారి మాటలు విని "వాజిబ్ (తప్పనిసరి) అయ్యింది" అని అన్నారు. మరికొంత

٩٥١ - وعن أبي الأسود قال: قَدِمْتُ المَدِينَةَ، فَجَلَسْتُ إلى عُمَرَ بنِ الخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ فَمَرَّتْ بِهِمْ جَنَازَةٌ، فَأُثْنِيَ عَلى صَاحِبِها خَيْراً فقال عُمَرُ: وَجَبَت، ثم مُرَّ بِأُخْرَى، فَأُثْنِيَ على صَاحِبِها خيراً، فَقَالَ عُمَرُ: وَجَبَت، ثم مُرَّ بِالثَّالِثَةِ، فَأُثْنِيَ عَلى صَاحِبِها شرًّا، فَقَالَ عُمَرُ: وَجَبَتْ؛ قَالَ أَبو الأَسْوَدِ: فَقُلْتُ:

సేపటికి జనం ఇంకో శవపేటికను మోసుకెళ్తూ కనిపించారు. మా సమీపంలో కూర్చొని ఉన్నవారు చనిపోయిన వ్యక్తి గురించి చెడుగా చెప్పుకోసాగారు. వారి మాటలు విని ఉమర్ (రజి) "వాజిబ్ అయ్యింది" అని అన్నారు.

అప్పుడు నేను విషయం ఏమిటో తెలుసుకుందామని ఆయన్ని "విశ్వాసుల నాయకా! ఏం వాజిబ్ అయ్యింది?" అని అడిగాను. అందు కాయన "నేను దైవప్రవక్త (సల్లం) అన్నమాటే అన్నాను. ఆయన ఒకసారి మాకు హితోపదేశం చేస్తూ, "ఒక ముస్లిం మంచితనాన్ని గురించి నలుగురు వ్యక్తులు సాక్ష్యం ఇస్తే దేవుడు అతణ్ణి స్వర్గంలోకి ప్రవేశింపజేస్తాడు" అని చెప్పారు. అది విని మేము "ముగ్గురు వ్యక్తులు సాక్ష్యం ఇస్తేనో?" అని అడిగాం. అందుకాయన "ముగ్గురు సాక్ష్యం ఇచ్చినా సరే" అన్నారు. మేము మళ్ళీ "ఇద్దరు సాక్ష్యం ఇస్తేనో?" అని అడిగాం. "ఇద్దరు ఇచ్చినా సరే" అన్నారాయన. ఆ తర్వాత మేము ఒక వ్యక్తి సాక్ష్యం గురించి అడగలేదు" అని చెప్పారు. *(బుఖారీ)*

وما وَجَبَتْ يَا أَمِيرَ المُؤْمِنِينَ؟ قال: قُلْتُ كما قَالَ النَّبِيُّ ﷺ: «أَيُّمَا مُسلِم شَهِدَ لَهُ أَربعَةٌ بِخَيرٍ، أَدخَلَهُ اللهُ الجَنَّةَ» فَقُلْنَا: وثَلاثَةٌ؟ قال: «وثَلاثَةٌ» فقلنا: واثنانِ؟ قال: «واثنانِ» ثُمَّ لَم نَسأَلهُ عَنِ الواحِدِ.

رواه البخاري.

*(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం)*